# 58

# శుభ వర్తమానము, సువార్త

## (యెషయా 61)

దేవుని పట్టణము యొక్క భవిష్యత్ మహిమను గూర్చిన వార్త 61వ అధ్యాయంలో కొనసాగుచున్నది. వర్ణనలోని ఈ భాగములో, ఈ వర్తమానమును తీసికొనిరానైయున్నవాని గూర్చి, అనగా మెస్సీయా గూర్చి (వచనాలు 1–3), మరియు దేవుని స్తుతించుట (వచనాలు 4–9) వలన కలుగనైయుండిన ఉజ్జీవము (వచనాలు 10, 11) గూర్చి మనకు తెలుపబడియున్నది.

### శుభ వర్తమానమును తెచ్చువాడు (61:1–3)

ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది
దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా
  నన్ను అభిషేకించెను
నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును
చెరలోనున్న వారికి విడుదలను
బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును
యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన
  దినమును ప్రకటించుటకును
దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును
సీయోనులో దుఃఖించువారికి ఉల్లాస వస్త్రములు
  ధరింపజేయుటకును
బూడిదెకు ప్రతిగా పూదండను
దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును
భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును
వారికిచ్చుటకును ఆయన నన్ను పంపియున్నాడు.
యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు
నీతి అను మస్తకివృక్షములనియు
యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును.

"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది" (వచనం 1) అనగా, సేవకుడు ఏర్పరచుకొనబడి దేవుని చిత్తమును నెరవేర్చుటకు ఆయన చేతికి అధికారమీయబడినాదని అర్థం. మెస్సీయాకు అధికారమీయబడుట ఇదివరకు, 11:2–4లో, పేర్కొనబడినది, మరియు నీతిని స్థాపించుటతో (11:5), తత్ఫలితంగా దేవుడు హెచ్చింపబడుటతో (11:9, 10) సూటిగా సహసంబంధము కలిగియున్నది. సువార్తను చాటించుట ద్వారా ఇది సాధింపబడుతుంది. మొదటి వచనము యింకా ఇలా చెప్పుచున్నది, "ఏలయనగా దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను ..." ఇక్కడ మాటలాడుచున్నదెవరో గుర్తింపబడునట్లు విజ్ఞానంతో

నిండిన శ్రద్ధ ఎక్కువగా చూపబడింది. యెషయా తన గురించే మాటలాడుచుండెనని కొందరు అభిప్రాయపడుచున్నారు; కానీ ఈ వాంగ్మూలమును చేయుచున్నవాడు ప్రకటన చేయుట మాత్రమే కాదు గాని వర్ణింపబడిన దీవెనలు ప్రదర్శించాడని కూడ ఈ క్రింది వచనములు సూచిస్తున్నాయి. మాటలాడుచున్నవాని గుర్తింపుకు సంబంధించినంత వరకు మనము సంశయించాల్సిన అవసరంలేదు, ఏలయనగా యేసు – దేవుని సేవకుడైనవాడు (53:11) – ఇక్కడ వర్ణింపబడియున్నాడని పరిశుద్ధ లేఖనములు బయలుపర్చుచున్నవి (అపొస్తలుల కార్యములు 3:13, 26; 4:27, 30 చూడుము). యేసు తన బహిరంగ పరిచర్య ప్రారంభంలో నజరేతులోని సమాజమందిరములో ఉన్నప్పుడు, ఆయన యెషయా గ్రంథంలోని ఈ వాక్యాభాగమును బుద్ధిపూర్వకంగా కనుగొని దానిని చదివి వినిపించాడు. అప్పుడాయన, "నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినది" అని చెప్పాడు (లూకా 4:21). యేసు యెషయా చేత వర్ణింపబడిన దేవుని సేవకుడై యున్నాడను తుది అభిప్రాయమునకు తుది మెరుగులు దిద్దుచు దానిని ఇది న్యాయసమ్మతము చేయచున్నది.

"అభిషేకింపబడిన" (*mashach*) అనుపదము "మెస్సీయ" అను అర్థమిచ్చు నామవాచకము ఉత్పన్నమైన క్రియయై యున్నది. "సువర్తమానము ప్రకటించును" సెప్టువజింట్‌లో (గ్రీకు భాషలోనికి పరివర్తనము చేయబడిన బైబిల్ గ్రంథం) (*euangelidzomai*) అను గ్రీకు పదముతో అనువదింపబడినది, ఇది క్రొత్త నిబంధన ప్రబోధములకు గల మూలాధారము మరియు వాటి విషయాల గూర్చి క్రొత్త నిబంధన రచయితలు కలిగియున్న గ్రహింపును బయలుపర్చుచున్నది. "చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకు" అను మాటలు యెషయా యొక్క శ్రోతలకు గొప్ప హిత వత్సరమును గుర్తుచేయును, ఈ సమయంలో అచ్చియున్నావారు విముక్తి చేయబడిరి మరియు వారి సొత్తు సొంత దారులకు తిరిగి ఇవ్వబడింది (లేవీయకాండము 25:10–16).

సువర్తమానమును తెచ్చువాడు "యెహోవా హితవత్సరమును చాటించవలసి యుండినది" (వచనాలు 2; లూకా 4:19 చూడుము), అప్పుడు దేవుడు దుర్మార్గులకు ప్రతీకారము చేసి "దుఃఖాక్రాంతులందరిని" ఓదార్చును. "అభిషేకింపబడినవాడు సాధించిన రెండవ విషయము పునఃస్వాధీనము చేసికొనుట మరియు పునఃరుద్ధరణ గావించుట ... . 49:1 మొదలుకొని వ్రాయబడియున్నట్లుగా, బబులోనుచెరలో నుండి నిర్మానుష్యమైన దేశానికి తిరిగి వచ్చుటకు సంబంధించిన చిత్రము ఒక బృహత్తర పునఃప్రాప్తి నిమిత్తమైన పదే పదే ప్రత్యక్షమయ్యే ప్రసక్తియై యున్నది, అనగా దేవుని వాస్తవమైన రాజ్యములోనికి, ఆధ్యాత్మిక స్వాస్థ్యమైయున్న ప్రదేశములోనికి ప్రవేశించుటయై యున్నది."[1]

ఈ అధ్యాయమునకు వెలుపల, "పూదండ" అని అనువదింపబడిన హెబ్రీ పదము (వచనాలు 3, 10) యెషయా గ్రంథం 3:20లో మాత్రమే కనబడుతుంది. అక్కడ, సీయోను కుమార్తెల ఆహ్లాదమునుగొల్పు అందమైన ఆభరణములు మరియు వస్త్రముల శోభ గూర్చి వర్ణించుటలో, ఈ పదము "శిరోభూషణములు" అని అనువదింపబడింది. ఈ అధ్యాయంలో కూడ, అది బట్టతో అల్లబడిన పచ్చపట్టుతోచేయబడిన, ఒక రకమైన ఆభరణములతో కూడిన శిరోభూషణమును సూచించుటకు అవకాశములున్నవి. మనము దేవుని యెదుట మనలను మనము అలంకరించుకొనుటకు ప్రయత్నించినప్పుడు, మన ప్రయాసములు ఎల్లప్పుడు ఆశాభంగమును కలుగజేస్తాయి. "ఆయన మహిమపర్చబడునట్లు" దేవుడు మనకు

పరిశుద్ధాలంకారమును అనుగ్రహించును.

## గొప్ప పరివర్తనము (61:4-9)

చాలకాలమునుండి పాడుగానున్న స్థలములను వారు కట్టుదురు
పూర్వమున పాడైన స్థలములను కట్టుదురు
పాడైన పట్టణములను నూతనముగా స్థాపింతురు
తరతరములనుండి శిథిలములైయున్న పురములను బాగు చేయుదురు.
అన్యులు నిలువబడి మీ మందలను మేపెదరు
పరదేశులు మీకు వ్యవసాయకులును
మీ ద్రాక్షతోట కాపరులును ఆగుదురు
మీరు యెహోవాకు యాజకులనబడుదురు
-వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు
  మిమ్మును గూర్చి చెప్పుదురు
జనముల ఐశ్వర్యమును మీరు అనుభవింతురు
వారి ప్రభావమును పొంది అతిశయింతురు
మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు
నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి
  వారు సంతోషింతురు
వారు తమ దేశములో రెట్టింపుభాగమునకు కర్తలగుదురు
నిత్యానందము వారికి కలుగును.
ఏలయనగా న్యాయముచేయుట యెహోవానగు నాకిష్టము
ఒకడు అన్యాయముగా ఒకనిసొత్తు పట్టుకొనుట నాకసహ్యము.
సత్యమునుబట్టి వారి క్రియాఫలమును వారికిచ్చుచు
వారితో నిత్యనింబంధన చేయుదును.
జనములలో వారి సంతతి తెలియబడును
జనముల మధ్యను వారి సంతానము ప్రసిద్ధినొందును
-వారు యెహోవా ఆశీర్వదించిన జనమని
వారిని చూచినవారందరు ఒప్పుకొందురు.

"అప్పుడు" ఒక గొప్ప పరివర్తనము కలుగుతుంది (వచనం 4). ఈ ప్రసక్తి దేశ బహిష్కరణ నుండి తిరిగి వచ్చిన తరువాత యెరూషలేమును పునఃనిర్మించుట గూర్చినది మాత్రమే కాదు, కానీ మెస్సీయా ద్వారా రానైయుండిన ఆధ్యాత్మిక సీయోను నిర్మాణమునకు కూడ సంబంధించినదై యున్నది.

5వ వచనంలో వర్ణింపబడిన సామర్థ్యములలో అన్యజనులు ఇశ్రాయేలుకు వాస్తవంగా ఉపచారముచేయుట గూర్చి ఎక్కడా వ్రాయబడలేదు. కాబట్టి, ఆధ్యాత్మిక సీయోనును సూచించుటకు ఈ వాక్యభాగమునకు రూపకాలంకార రీతిలో అర్థవివరణ నీయవలెను.

"మీరు యెహోవాకు యాజకులనబడుదురు; వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు మిమ్మును గూర్చి చెప్పుదురు" అని దేవుడు తన ప్రజలకు చెప్పాడు (వచనం 6). ఆధ్యాత్మిక సీయోనులో, ప్రత్యేకమైన యాజకత్వమనునది లేదు. ఒడంబడిక లోనికి ప్రవేశించువారు - యూదులు మరియు అన్యజనులు - "యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులు" అగుదురు

(1 పేతురు 2:5) సరికదా. ఒక ప్రత్యేకమైన “అభిషక్త వర్గము” అనువారు కూడ ఉండరు ఏలయనగా అందరును “మా దేవుని పరిచారకులు అని చెప్పుకొనబడుదురు.”

ఇంతేగాక, “మీరు రెట్టింపు భాగమునకు కర్తలగుదురు” (వచనం 7). అంతకు మునుపు ఎదుర్కొనిన “అవమానము”నకు బదులుగా, చెరలో నుండినవారు “రెట్టింపు భాగము” దీవెనలు పొందుకొందురు. “నిత్య సంతోషము” వారిదై యుండును. దేవుని నుండి కలుగు సంతోషము తాత్కాలికమైనది లేక ఐహికమైనది కాదు; అది నిరంతరము నిలుచునదై యున్నది.

8 మరియు 9 వచనములలో గల వాగ్దానములు భౌతిక ఇశ్రాయేలుకు పరిమితమై యుండలేదు. రోమీయులకు 9–11 అధ్యాయాల్లో వ్రాయబడినట్లు అని ఆధ్యాత్మిక ఇశ్రాయేలుకు కూడ వర్తిస్తాయి.

## సీయోను దేవునిని స్తుతించుచున్నది (61:10, 11)

శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను
ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తె రీతి గాను
ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసియున్నాడు
నీతి అను పైబట్టను నాకు ధరింపజేసియున్నాడు
కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను
  ఆనందించుచున్నాను
నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది
భూమి మొలకను మొలిపించునట్లుగాను
తోటలో విత్తబడినవాటిని అది మొలిపించునట్లుగాను
నిశ్చయముగా సమస్త జనముల యెదుట
ప్రభువగు యెహోవా నీతిని స్తోత్రమును ఉజ్జీవింప జేయును.

సందేశం ఒక స్తుతిగీతముతో ముగియుచున్నది. “మహానందముతో నేను ఆనందించుచున్నాను” (వచనం 10) అనునది అక్షరాలా “ఆనందించుచూ, నేను ఆనందించుదును” అయియున్నది. ఆమె పక్షమున దేవుని పని గూర్చి మననం చేయుచూ, “ఆయన నాకు రక్షణ వస్త్రము ధరింపజేసెను, నీతి అను పైబట్టతో ఆయన నన్ను కప్పెను” అని పలుకుచూ, సీయోను స్వతఃస్సిద్ధముగా పుట్టుకొనివచ్చు ఆనందముతో ఉప్పొంగును. తరుచుగా యెషయా గ్రంథంలోని ముగింపు అధ్యాయాలలో, “రక్షణ” మరియు “నీతి” కలిపి పేర్కొనబడుచుండును.[2] ఇవి ఆనందమునకు, ఓదార్పుకు, మరియు దేవుని స్తుతించుటకు గల హేతువులై యున్నవి. ఇట్టి ఆనందభరితమైన ఆశీర్వాదమును వర్ణించుటకు వివాహ మనఃకల్పన ఉపయోగింపబడింది.

11వ వచనంలో, విత్తుట మరియు మొలకెత్తుట గూర్చిన భావనలతో వ్యవసాయమునకు సంబంధించిన భాష ఉపయోగింపబడుచున్నట్లు మనము గమనించగలము. ఒక తోటలో విత్తనము స్వతఃస్సిద్ధముగా మొలకెత్తి ఎదిగిన తరువాత సాగుచేయబడు రీతిలో, దేవుని వాక్యమను విత్తనము కూడ మానవులమైన మన హృదయాల్లో మొలకెత్తి మన జీవితాల్లో “నీతి”ని ఉత్పన్నము చేయునట్లు ఎదిగి అభివృద్ధిచెందుతుంది.

సూచనలు

[1]J. Alec Motyer, *The Prophecy of Isaiah, An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 501. [2]యెషయా 45:8; 51:5, 6, 8; 59:16, 17; 62:1.

# వాక్యభాగాన్ని వివరించుట

**ఎడ్డీ క్లోయర్**

## ❖❖❖ సువర్తమానమును జీవితంలో సజీవం చేయుట ❖❖❖ (అధ్యాయం 61)

మనము సర్వసాధారణంగా ఆలకించుటకు ఆసక్తి కనుపర్చువానికి ఏదో ఒక సంతోషకరమైన సువర్తమానమును తెలియజెప్పవలెనని ఉద్దేశించినప్పుడు, "నేను నీకొక శుభవర్తమానమును తెచ్చియున్నాను!" వంటి మాటలతో మన ప్రకటనను ప్రారంభిస్తాము. ఇటువంటిది ఏదో ఒక విషయంతోనే ఈ అధ్యాయం మొదలగుచున్నది. "ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది బీదలకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను; నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును, చెరలోనున్న వారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును" అని సేవకుడు చెప్పుచున్నట్లు అది చిత్రించుచున్నది (వచనం 1).

"నీవు పాత నిబంధనను చదివియుండి అందులో యేసును చూడనట్లయితే, నీవు దానిని మరలా చదువవలసిన అవసరమున్నది ఏలయనగా నీవు కచ్చితంగా దానిని తప్పుగా అర్థంచేసికొన్నావు" అని ఒకరన్నారు. నిజముగా, పాత నిబంధనలో యేసు ఉన్నాడు; దానికి ప్రధాన కేంద్రము ఆయనే. దాని పుటలు ఆయన రాకడ నేపథ్యానికి ఒక రూపము నిచ్చుచున్నవి. ఈ సత్యమును సందేహించువారెవరైనను లూకా 4:16–22 చదువాల్సిందే. యేసు తన సొంత ప్రదేశంలోని సమాజమందిరములో యెషయా 61:1–3 చదివిన తరువాత, ఆయన కూర్చుండి ఇలా ప్రకటించాడు, "నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినది" (లూకా 4:21). యేసు క్రీస్తు – దేవుని కుమారుడు, తండ్రి చేత పంపబడినవాడు – పాత నిబంధనలోని ఈ ప్రవచనము యొక్క నిజమైన అర్థవివరణను మనకు తెలియజెప్పుట ఎంతో గొప్ప విషయమై యున్నది. ఈ అధ్యాయం మెస్సీయా రాకడ మరియు ఆయన పరిపాలన గూర్చినదై యున్నదనునది యేసు చేసిన ధ్రువీకరణములో గల భావమై యున్నది. అలాగైతే, "యేసు ఎటువంటి సువర్తమానమును తెచ్చాడు?" అని మనము ప్రశ్నించుకొనవలెను.

*యేసు నలిగిన హృదయముగలవారికి సువర్తమానము తెచ్చాడు.* ఆయన "దీనులకు సువర్తమానము ప్రకటించుటకు; నలిగిన హృదయము గలవారిని దృఢపరచుటకు; … దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకు" వచ్చాడని ఈ వాక్యభాగము చెప్పుచున్నది (వచనాలు 1, 2). యేసు మాత్రమే మానవుని హృదయాన్ని స్వస్థపరచగలడు. "నేనును, నీకు శిక్ష విధింపను, నీవు వెళ్లి ఇక పాపము చేయకుము" అని వ్యభిచారములో పట్టబడిన స్త్రీతో యేసుగాకింకెవరు చెప్పగలరు (యోహాను 8:11)? ఒక పక్షవాతముగల వానితో "నీ పాపములు క్షమింపబడియున్నవని" లేక "నీవు లేచి నీ మంచమెత్తికొని నీ యింటికి పొమ్ము"

అని దేవుని కుమారుడు గాక మరెవరు చెప్పగలరు (మత్తయి 9:5, 6)?

యేసు పరిచర్య మరియు మరణము *చెరలోనున్నవారికి సువర్తమానము తెచ్చినవి.* “ఆయన చెరలోనున్న వారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకు” పంపబడినాడు (వచనం 1బి). ఆయన ఇహలోకమందు పరిచర్య చేయుచుండిన సమయంలో యేసు, లోకము ఎప్పుడైనను ఎరుగనంతటి అతి గొప్ప స్వతంత్ర పోరాట యోధుడయ్యాడు. “... సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును” అని ఆయన సెలవిచ్చాడు (యోహాను 8:32). ఆయన సువార్తను బట్టియే, “మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని, యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపము నుండి విమోచింపబడి, నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము” అని పౌలు వ్రాయగలిగాడు (రోమీయులకు 6:17, 18). యేసు మనలను స్వతంత్రులనుగా చేసినట్లయితే, మనము “నిజముగా స్వతంత్రులమై యుందుము” అనునది క్రొత్త నిబంధన సాక్ష్యమై యున్నది (యోహాను 8:36).

యేసు ప్రముఖంగా *పాపుల కొరకైన సువర్తమానము తెచ్చాడు.* సీయోను, మెస్సీయా రోజుల్లో, “శృంగారమైన పాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను, ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తె రీతిగాను, ఆయన రక్షణ వస్త్రములను నాకు ధరింపజేసి యున్నాడు, నీతి అను పైబట్టను నాకు ధరింపజేసి యున్నాడు, కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను; నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది” అని గానం చేస్తూ పొంగి పొరలుచుండు మహానందముతో కేకలువేయగలదు (వచనం 10). “మరియు, ఓ శిశువా, నీవు సర్వోన్నతుని ప్రవక్తవనబడుదువు; మన దేవుని మహా వాత్సల్యమునుబట్టి వారి పాపములను క్షమించుటవలన తన ప్రజలకు రక్షణ జ్ఞానము ఆయన అనుగ్రహించునట్లు, ఆయన మార్గములను సిద్ధపరచుటకై నీవు ప్రభువునకు ముందుగా నడుతువు” అని యాజకుడైన జెకర్యా తన కుమారుడైన యోహాను గూర్చి, అనగా క్రీస్తుకు అగ్రేసరుడుగా వచ్చినవాని గూర్చి ప్రవచించాడు (లూకా 1:76, 77). మనము యేసును మన రక్షకుడని పిలిచెదము ఏలయనగా ఆయన మన పాపములను క్షమించి నిరాశాపూరితమైన సమాధిలో నుండి మనలను రక్షించాడు.

ఏ దినముల గూర్చియైతే యెషయా ప్రవచించాడో ఆ దినములు వచ్చాయి; రానైయుండిన సేవకుని పెదవుల నుండి వచ్చిన వాక్కులు నెరవేరాయి. ఈ సందర్భంలో, మనము వెనుకకు చూచుచున్నాము, ముందుకు కాదు. మనకు, ఈ ప్రవచనము ఒక వాస్తవమై యున్నది, గనుక మనము సంతోషించి ఆనందించవచ్చును. సువర్తమానము దినములలో, సువార్త యుగములలో మనము జీవించునట్లు మనలను అనుమతించుచున్నందుకు మన దేవునికి మన హృదయాంతరాళములలో నుండి వచ్చు స్తుతిగాన కేకలు వేయుదము!

## ❖❖❖ పనిచేయుచున్న దేవుడు! ❖❖❖
## (61:1–3)

దేవుని వెంబడించుటకు అంకితమైయున్న ప్రతివాడు, “దేవుడు నా జీవితంలో పని చేయుచున్నాడని, నాలో నివసించుచున్నాడని, నన్ను కాపాడుటకు ఆయన శ్రద్ధాభక్తితో నన్ను కనిపెట్టుకొని యుంటున్నాడని నాకెలాతెలుస్తుంది?” అని తనను తాను ప్రశ్నించుకొంటాడు.

ఇదొక ప్రాముఖ్యమైన ప్రశ్న, గనుకనే దేవుడు తన కృపాకనికరము చొప్పున దీనికి సమాధానమిచ్చాడు.

దేవుని దూత గిద్యోనును దేవుని సేవకు పిలిచినప్పుడు, “యెహోవా మాకు తోడైయుండిన యెడల, ఇదంతయు మాకేల సంభవించెను? … ఆయన అద్భుతకార్యములన్నియు ఏమాయెను?” అని గిద్యోను ఆ దూతను ప్రశ్నించాడు. (న్యాయాధిపతులు 6:13 చూడుము.) గిద్యోను వెదకుచుండినటువంటి అద్భుతముల గూర్చిన నిదర్శనములను మనము ఆశించకూడదని లేఖనములు, పరోక్షంగా, సూచించుచున్నవి. దేవుని సన్నిధి నీతో నాతో కూడ ఉన్నదను నిశ్చయత తేలుచున్న గొడ్డలై యుండదు (2 రాజులు 6:1–7), పునరుత్థానములతో అంతరాయము కలుగజేయబడిన అంత్యక్రియల ఊరేగింపై యుండదు (లూకా 7:11–15), లేదా ఒకసారి భోంచేయుటకు సరిపడు రొట్టెలు మరియు చేపలు వేల కొలది ప్రజలకు సరిపడునట్లు హెచ్చింపబడినవై యుండదు (మత్తయి 14:15–21). దేవుడు ఆశ్చర్యజనకంగా పనిచేసాడు – ఈ విషయమై రెండు నిబంధనలు కూడ సాక్ష్యమిచ్చుచున్నవి – గనుక ఆయన అనుకుంటే చాలు మరలా అదే విధంగా కార్యములు చేయగలడు. ఏదిఏమైనా, ఆయన ఈ రోజుల్లో దైవాధీనమైన సమయోచితంగా పనిచేయుననునది పరిశుద్ధాత్ముని సందేశమై యున్నది. అనగా, సృష్టి ద్వారా మరియు సృష్టిలో, పరోక్షంగా, దైవీకమైన తన ప్రణాళిక మరియు ఉద్దేశముల చొప్పున ఆయన తన ఆశ్చర్యకార్యములను చేయును. మనము విశ్వాసముగల నేత్రములతో దృష్టించినట్లయితే, యెషయా 61:1–3లో ముందుగానే చెప్పబడిన దేవుని కార్యములు మనము చూడగలము.

*ఒక మంచి బహుమానము నీ యొద్దకు వచ్చినప్పుడు, దాని వెనుక దేవుని హస్తమున్నదని నీవెరుగుదువు.* “శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును … .” (యాకోబు 1:17). యాకోబు రూఢిగా చెప్పుచున్న సత్యములో “ప్రతి” అను మాట చేరియున్నది. ఏదైన మంచి వరము మన యొద్దకు వచ్చినప్పుడు, మనము దేవునికి కృతజ్ఞతగల వందనములు తెలియజేసికొనుట ద్వారా మనము దేవుని మహిమపర్చగలమని ఆయన స్వాధికారంతో చెప్పుచున్నాడు. దేవుడు మన జీవితములలో పనిచేయుచున్నాడని చెప్పగలుగుటకు ఆ మంచి వరమే ఒక నిదర్శనమై యున్నది.

*లేఖనములలోని సత్యము నీ జీవితములోనికి వచ్చినప్పుడు, ఈ జ్ఞానోపదేశమును దేవుడు కలుగజేయుచున్నాడని నీవెరుగుదువు.* మనము విశ్వాసము వలననే నడుచుకొనవలెనని కోరబడియున్నాము (2 కొరింథీయులకు 5:7), మరియు లేఖనములను అంగీకరించుట ద్వారా విశ్వాసము కలుగును (రోమీయులకు 10:17). దేవుడు తన ఆధ్యాత్మిక నియమముల ద్వారా కార్యములు చేయుచు, ప్రతి ఒక్కరికి ఆయన చిత్తమును గూర్చిన తెలివిని కలుగజేయుటకు దేవుడు తన పనులలో తాను నిమగ్నమైయున్నాడు.

*ఎవరైనా ఒకరు దేవుని చిత్తమునకు లోబడుటకు ఎన్నుకొనుట నీవు గమనించినప్పుడు, దేవుడు పని చేయుచున్నాడని నీవు చూచుచున్నావు,* మనము నాటుదుము మరియు నీళ్లు పోయుదుము, కానీ వృద్ధి కలుగజేయువాడు దేవుడే అని పౌలు చెప్పుచున్నాడు (1 కొరింథీయులకు 3:6). దేవుని ఆదేశములకు మరి ఎక్కువ సంపూర్ణంగా లోబడవలెనని ఒక క్రైస్తవుడు తీర్మానించుకొన్నప్పుడు, దేవుడు అతని జీవితంలో పని చేయుచున్నాడని

అర్థమగును.

*నీవు చేసిన ఏదో ఒక పొరపాటు లేదా పాపమునుండి దేవుని గూర్చి అతి గొప్పదైన సత్యము నీవు నేర్చుకొనునప్పుడు, దేవుడు పనిచేయుచున్నాడని నీవు చూచుచున్నావు.* ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి దండించునని దేవుని వాక్యము మనకు స్పష్టంగా తెలియజెప్పుచున్నది (హెబ్రీయులకు 12:6), ఒక తల్లి గాని తండ్రి గాని తమ పిల్లలను సరిదిద్దు రీతినే, దేవుడు మనలను సరిదిద్దుచుండును.

*ఒక విషాదాంతములో నుండి మేలు కలుగుట నీవు చూచినప్పుడు, దేవుడు పనిచేయుచున్నాడని నీవెరుగుదువు.* సమస్తమును మన మంచికే సమకూడి జరుగునట్లు దేవుడు చేయును (రోమీయులకు 8:28). మంచి అనునది స్వాభావికముగా చెడు నుండి కలుగదు; ఆయనను ప్రేమించువారి మరియు ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారి జీవితములలో మంచి జరుగునట్లు చేసేది దేవుడే.

*భరించరాని భారముతో మూలుగుచుండు ఒక ఆత్మ దైవీకమైన సత్యముతో లేదా క్రైస్తవ స్నేహితులతో ఆదరింపబడుట నీవు చూచినప్పుడు, మనస్సు గాయపడినవారికి దేవుడు ఉపచారము చేయుచున్నాడని నీవు చూచుచున్నావు.* అతడు ఇతరులను ఆదరించగలుగునట్లు దేవుడు అతనిని ఆదరించాడని పౌలు చెప్పుచున్నాడు (2 కొరింథీయులకు 1:4). విచారములో, దుఃఖములో, లేదా బాధలో ఉన్న వారందరి గూర్చి దేవుని హృదయం విలవిలలాడుచూ కొట్టుకొంటుంది. వారికి నిరీక్షణ, ఊరడింపు, మరియు శాంతిని కలుగజేయుటకు దేవుడు తన కార్యములను చేయును.

*నీవొక శోధనను జయించావని పసిగట్టినప్పుడు, నీ జీవితంలో దేవుడు పనిచేయుచున్నాడని అర్థం.* మనము సహింపగలిగిన దాని కంటె ఎక్కువగా ఆయన మనలను శోధింపబడనీయడనియు, అట్టి ప్రతి శోధనను జయించుటకు ఆయన ఒక మార్గమును సమకూర్చుననియు పౌలు చెప్పుచున్నాడు (1 కొరింథీయులకు 10:13).

*ప్రపంచమందంతటను సువార్త ప్రబోధింపబడుట నీవు చూచునప్పుడు, దేవుడు తన కార్యములను చేయుచున్నాడని నీవు గమనించుచున్నావు.* సువార్తను సృష్టించుటకును దాని యందు రక్షింపగల ఆయన శక్తిని ఉంచునట్లును దేవుడు తన కుమారుని పంపెను (రోమీయులకు 1:16). సువార్త కలుగునట్లు ఆయన తన కుమారుని అనుగ్రహించినందు వలన, ఈ సువార్తను వ్యాపింపజేయుటకు ఆయన తన ప్రజల ద్వారా మరియు పరిస్థితుల ద్వారా తన కార్యములు చేయునని మనకు తెలియుచున్నది కాదా?

దేవుడు చేయుచున్న అద్భుతకరమైన కార్యములు గూర్చి ఇంకా ఎక్కువగా తెలిసియుంటే బాగుండేదని మనమందరమును ఆశిస్తున్నాము. దేవుడు మన కొరకు చేసిన విషయముల గూర్చి మనము యింకా ఎక్కువ తెలిసికొందుమని అపేక్షిస్తూ, మనము పరలోకము కొరకు ఎదురు చూచుచున్నాము. ఆయన మన కొరకు తన ఆశ్చర్యకరమైన సమకూర్పు ద్వారా చేసిన వాటన్నిటిని ఎలా చేసాడో బహుశా దేవుడు మనకు చూపించును.

మనము పరలోకమునకు చేరుకొనునంత వరకు, దేవుని కుడి హస్తము మనపై నున్నదని గమనించు విషయంలో మనము మరి ఎక్కువ నిష్ణాతులము కావలసియున్నది. మనము ఆయన చర్యలను చూడలేనప్పుడు, ఆయన మన భౌతిక కళ్ల తెర వెనుక పనిచేయుచున్నాడని మనము జ్ఞాపకముంచుకొనవలెను. మనము ఆయన ఆశ్చర్య కార్యములను చూచునప్పుడు

– చూడనప్పుడు సహితము – ఆయనను స్తుతించుచు మన కృతజ్ఞతను ఆయనకు తెలుపుకొందాము.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ సువర్తమానము ❖❖❖
### (61:1)

లూకా 4:18, 19లో, యేసు నజరేతులోని సమాజమందిరములోనికి ప్రవేశించి లేఖనములను చదువుచుండెను. ఆయన ప్రవక్తయైన యెషయా రచించిన ప్రవచనమును కనుగొని దాని చదివెను, "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది, బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకును, నలిగినవారిని విడిపించుటకును, ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు." ఈ వాక్యభాగమును చదువుట ఆయన ముగించినప్పుడు. యెషయా పలికిన పలుకులు ఆయనను సూచించుచున్నవని సవినయంగా తెలియజేసాడు.

ప్రబోధించుటకు అత్యధికంగా కష్టమైన స్థలము ఒకరు తాను పుట్టిపెరిగిన స్థలమై యున్నది. సువార్త ప్రబోధించుటకై యేసు తన స్వస్థలమునకు తిరిగి వెళ్లినప్పుడు ఆయన యెషయా గ్రంథంలోని ఈ వాక్యభాగమును ఉపయోగించాడు.